# నాయకులు కాదు.. ప్రజలు గెలువాలి

- తెలంగాణలో ఇంటింటా సంక్షేమ ఫలాలు
- ప్రతి పక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు
- మరో సారి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా
- భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- పనిచేసేవారికి అవకాశమివ్వండి
- ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య
- రేగొండ మండలంలో ఆత్మీయ సమ్మేళనాలు

రేగొండ (గోరికొత్తపల్లి) నవంబరు 3 : రానున్న ఎన్నికల్లో నాయకులు కాదని, ప్రజలు గెలవాలని, అప్పుడే తెలంగాణ అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. తెలంగాణలోని ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాయని, తిరిగి అధికారం ఇస్తే రానున్న రోజుల్లో భావితరాల వారికి బంగారు బాటలు ప్రభుత్వం వేస్తుందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గాంధీనగర్, కోనరావుపేట, వెంకటేశ్వర్లపల్లె, సుల్తాన్‌పూర్, జగ్గయ్యపేట, రామగుండాలపల్లెల్లో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాలను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మటిక సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో పాటు ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని గడప గడపకూ ఏదో ఒక సంక్షేమ పథకం అందిందని, ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే రానున్న రోజుల్లో గ్రామాలు మరింత అభివృద్ధి చెంది, ప్రజలు ఆర్థికంగా బలపడతారన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, పరిపాలనా సౌలభ్యం కోసం గోరికొత్తపల్లి మండలంతో పాటు నాలుగు గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశామని, దీంతో ఆయా గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు


ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో సొంత గూటికి చేరిన బీఆర్ఎస్ నాయకులు

### అభివృద్ధి చేసే వారిని ఆశీర్వదించండి

**- ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య**

నిత్యం ప్రజా సంక్షేమం కోసం పని చేసే వారిని ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. గోరికొత్తపల్లి మండలంలో ఇప్పటి వరకు గోరిసాబ్ భూములకు సంబంధించి ఈ ప్రాంత రైతులందరికీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పట్టాలు ఇప్పించాన్నారు. సమావేశంలో రేగొండ, గోరికొత్తపల్లి మండలాల ఎన్నికల ఇన్‌చార్జిలు గండ్ర అభిలాష్‌రెడ్డి, సుజిత్‌రెడ్డి, యాదగిరిగౌడ్, జడ్పీటీసీ సాయిని విజయ, సర్పంచ్‌లు సంతోష్, లింగంపెల్లి శ్వేత, చిగురు మామిడి రజిత, అంబాల చందు, పాతపెల్లి సంతోష్, ఎంపీటీసీ ఎంపీ హమీద్, గండు కుమార్ గౌడ్, జుపాక నీలాంబరం, బండి కిరణ్‌గౌడ్, చిగురుమామిడి రాజు, బైకాని సదయ్య, లింగంపెల్లి రాజు, వంచనగిరి వీరేశం, కానుగంటి శ్రీనివాస్, నిమ్మల రాజు, సుధాకర్, కొంరారెడ్డి, వెంకటేష్, పురుషోత్తం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### సొంత గూటికి బీఆర్ఎస్ నాయకులు

గురువారం కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం తిరిగి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో సొంత గూటికి చేరారు. మండల కేంద్రానికి చెందిన మైస సురేందర్, రొంటల ప్రశాంత్, మేకల తిరుపతి, ఎండీ ముస్తఫా తిరిగి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మోడెం ఉమేశ్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్, టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి, నాయకులు పున్నం రవి, మైస భిక్షపతి, అంబాల చందు తదితరులు పాల్గొన్నారు


టేకుమట్ల : గర్మిళ్లపల్లిలో ప్రచారం


గణపురం : చెల్పూరులో..


చిట్యాల : ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ సాగర్

# మళ్లీ బీఆర్ఎస్ గెలవాలి

- గండ్రకు భారీ మెజార్టీ ఇవ్వాలి
- ఇంటింటా ప్రచారంలో శ్రేణులు

టేకుమట్ల : తెలంగాణలో మరింత అభివృద్ధి జరగాలంటే మళ్లీ బీఆర్ఎస్ గెలవాలని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కూతురు, కోడలు ప్రియాంకరెడ్డి, వైశాలి అన్నారు. శుక్రవారం మండలంలోని గర్మిళ్లపల్లిలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి వారు ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి గండ్రను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవి, సర్పంచ్ నల్లబెల్లి రమ, పుప్పాల రాజు, ఏనుగు తిరుమల, దొడ్డ కోటి, రవీందర్, లచ్చిరెడ్డి, నర్సింగరావు, సారయ్య, పెరుమాండ్ల మొగిలి, తిరుపతి, బందెల నరేశ్ పాల్గొన్నారు.

**గణపురంలో..**

గణపురం : భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, చెల్పూరులో సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావుతో పాటు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో రమాదేవీ మధుకర్, అయిత రమేశ్, జెట్టి కనకరాజు, రజియా, పిన్నింటి శ్రీనివాస్‌రావు, అంజాద్‌పాషా, అల్లూరి శ్రీనివాస్, కళ్లెపు రవీందర్, పవన్, సుధాకర్, సతీశ్ కుమార్, గుర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాలలో..**

చిట్యాల : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గులాబీ శ్రేణులు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. శుక్రవారం లక్ష్మీపూర్‌తండా గ్రామంలో జడ్పీటీసీ గొర్రె సాగర్ సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అదే గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్‌గౌడ్, నాయకులు కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు.


శాయంపేట : మైలారంలో ఇంటింటా ప్రచారం

**మైలారంలో..**

శాయంపేట : మండలంలోని మైలారంలో భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపును కోరుతూ నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, సర్పంచ్ ప్రసాద్ బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో విజయ, అర్జల సునీతాసాంబరెడ్డి, దూదిపాల రాజిరెడ్డి, చల్లా సంజీవరెడ్డి, బత్తిని తిరుపతి, నూనె కిరణ్, మోతె సమ్మయ్య, దూదిపాల మోహన్‌రెడ్డి, బత్తిని ఐలయ్య, బొంతల శంకర్, మస్కె భాస్కర్, ఏనుగుల దిలీప్, దూదిపాల రామిరెడ్డి, మోతె కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

### నేడు దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం

కృష్ణకాలనీ, నవంబర్ 3 : దివ్యాంగుల పెన్షన్‌దారుల ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం భూపాలపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు భారత జాగృతి దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ కుమారస్వామి గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి, దివ్యాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవారెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్య హాజరయ్యే ఈ సమ్మేళనానికి దివ్యాంగ పెన్షన్‌దారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

### మొదటి రోజు రెండు నామినేషన్లు

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి అసెంబ్లీ స్థానానికి మొదటి రోజైన శుక్రవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. చందుపట్ల కీర్తిరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు నామినేషన్లు దాఖలు చేయగా, రిటర్నింగ్ అధికారి రమాదేవి వాటిని స్వీకరించారు. సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కార్యాలయం వద్ద బందోబస్తు నిర్వహించారు.

వాల్ రైటింగ్స్‌కు

## యజమాని అనుమతి తప్పనిసరి

శాయంపేట, నవంబర్ 3 : రాజకీయ పార్టీలకు సంబంధించి గోడలపై రైటింగ్స్, ఫ్లెక్సీలు, పోస్టర్లు వేయడానికి యజమాని అనుమతి తప్పనిసరిగా ఉండాలని మండల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి ఆమంచ కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని పత్తిపాక, ప్రగతిసింగారం, వసంతాపూర్, కొప్పుల, పెద్దకోడెపాక, గోవిందాపూర్ గ్రామాలను శుక్రవారం ఆయన సందర్శించి మోడల్ కోడ్ అమలును పరిశీలించారు. ఇప్పటికే గ్రామాల్లో పార్టీల వాల్ రైటింగ్స్, ఫ్లెక్సీలు తొలగించామన్నారు. అనుమతి తీసుకుని వీటిని ఏర్పాటు చేస్తే అభ్యర్థి ఖాతాలో ఖర్చును వేయడం జరుగుతుందన్నారు. సభలు, సమావేశాలకు పార్టీల నేతలు పోలీసులు, ఆర్డీవో అనుమతి తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు గట్లకానిపర్తిలో మాత్రమే వాల్‌రైటింగ్‌కు ఒకరు పర్మిషన్ తీసుకున్నారన్నారు. ఆయన వెంట అసిస్టెంట్లు లక్ష్మణ్, తులసీనాథ్ ఉన్నారు.


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సారయ్య

## రాబోయేది కేసీఆర్ సర్కారే

**ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సారయ్య**

**బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు**

శాయంపేట, నవంబర్ 3 : రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. శాయంపేట మండల వైఎస్సార్‌టీపీ అధ్యక్షుడు అల్లె అర్జున్, ఎంసీపీఐ జిల్లా నాయకుడు పింగిలి రాజిరెడ్డితోపాటు 20 మంది బీఆర్ఎస్‌లో శుక్రవారం చేరారు. భూపాలపల్లి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీరికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు చేసినా మూడో సారి గెలిచేది బీఆర్ఎస్ అని, సీఎం కేసీఆరేనని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

**ప్రగతిసింగారం ట్రాక్టర్ యూనియన్ మద్దతు**

ప్రగతి సింగారం ట్రాక్టర్ యూనియన్ ప్రెసిడెంట్ పెంట రాజన్న, నాయకులు పిట్టల రఘుపతి, మాదారపు సమ్మయ్య, మోరె రవి, పిట్టల సుధాకర్, మిరియాల తిరుపతి, బల్ల సతీశ్, మూలగుండ్ల సందీప్ రెడ్డి, చిలుకల తిరుపతి, సతీశ్, రవి, మాదం శ్రీకాంత్, తుమ్మల అనిల్, భూక్యా అఖిల్, గాజె తిరుపతి భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని కలిసి తమ మద్దతు ప్రకటించారు. కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, సర్పంచ్ పోతు సుమలతా రమణారెడ్డి, దూలం నాగరాజు, మామిడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### తండ్రికి తలకొరివి పెట్టిన కూతుళ్లు

శాయంపేట, నవంబర్ 3 : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన కొండి రాజశేఖర్ శుక్రవారం గుండెపోటుతో ఎంజీఎంలో మృతి చెందారు. అతని భార్య కొన్నేండ్ల క్రితమే చనిపోయింది. ఈ క్రమంలో అతని ఇద్దరు కూతుళ్లు శ్రీనిధి, శివాని చేతిలో డబ్బులు లేక ఇబ్బంది పడుతుండడంతో స్థానికులు ముందుకొచ్చి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. దీంతో వారు తమ తండ్రికి తల కొరివి పెట్టారు.

### ముగ్గురిపై కేసు నమోదు

శాయంపేట, నవంబర్ 3 : మద్యం మత్తులో రోడ్డుపైనే బాటిళ్లను పగులగొట్టి హల్‌చల్ చేసిన ముగ్గురిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఆయన కథనం మేరకు గురువారం అర్ధరాత్రి మండలంలోని మాందారిపేట శ్రీసాయి వైన్స్ సమీపంలో బీర్లు తాగిన ఆకతాయిలు రోడ్డుపైనే సీసాలను పగులగొట్టారు. శాయంపేటకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ఈ క్రమంలో రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు విషయం తెలియగా, వైన్ షాపులో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా వారిని రాజ్‌కుమార్, శ్రీధర్, దిలీప్‌గా గుర్తించి కేసు నమోదు చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరు గొడవలకు దిగినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

### విస్తృతంగా వాహనాల తనిఖీ

శాయంపేట, నవంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా వాహనా తనిఖీ చేపట్టారు. శాయంపేట ఎస్సై దేవేందర్ ఆధ్వర్యంలో మండలంలోని కొప్పుల, నేరేడుపల్లి గ్రామాల పరిధిలో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ బలగాలతో శుక్రవారం ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డబ్బులతో పాటు మద్యం వంటివి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.